కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయండి

– సీపీఐ ప్రచార భేరిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర – శృంగవరపుకోట: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రధాని మోడీ నాయకత్వంలో అదాని, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సీపీఐ-సీపీఎం ప్రచారభేరి పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుణ్యగిరి రోడ్డులో సీపీఐ శ్రేణులు ఇంటింటికీ పాదయాత్రగా వెళ్లి ప్రధాని మోడీ, సీఎం జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న దురాగతాలను తెలిపే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని, ఓడ రేవుల్ని, మన అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. మోడీ అండదండలతో అదానీ ఏ విధంగా మోసం చేసి లక్షల కోట్లు కొల్లగట్టాడో హిండెన్బర్గ్ నివేదిక బట్టబయలు చేసిందని గుర్తు చేశారు. ఇక దేశంలోని అడవులను, భూములను, ప్రాజెక్టులను, గనులను కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కరెంటు బిల్లులను భారీగా పెంచేసిందని, పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడంలేదని గుర్తు చేశారు. ఇక మన రాష్ట్రానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రత్యేక హెూదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, ప్రత్యేక ప్యాకేజి వంటివి మంజూరు చేయకుండా ద్రోహం చేస్తున్నా గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. విశాఖపట్నం స్టీలుప్లాంటును ప్రవేటీకరణ చేసే దిశగా కేంద్రం తీసుకెళ్తున్నా రాష్ట్రం కిమ్మనకుండా చోద్యం చూస్తూ కూర్చోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ ప్రచారభేరీ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, మండల కార్యదర్శి మోపాడ మధు, నాయకులు కండిపల్లి భీముడు, షేక్ స్వామి, వాడపల్లి గోపి, అప్పలరాజు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కళాసీలు పాల్గొన్నారు.

బొబ్బిలి : ప్రచార బేరి కార్యక్రమాన్ని సిపిఎం, సిపిఐ బొబ్బిలి పట్టణ కమిటీలు ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి కోవెల సెంటర్ నుండి ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా సమితి నాయకులు మునకాల శ్రీనివాసరావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకర్రావు, జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి 27 వరకు మోడీని గెద్ద దించండి దేశాన్ని రక్షించండి ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. దేశ సంపదను ఆదానికి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లో ముంచారని అన్నారు. మోడీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బి.యుగంధర్, జి.గొరేష్, జె. రామారావు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దింపి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏప్రిల్ 14 నుంచి 30 వరకు ప్రచార బేరి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మేసి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కమ్యూనిస్టులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: మోదినిగద్దే దించండి..దేశాన్ని కాపాడండి...అని ప్రజలకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద సీపీఐ, సీపీఎం ప్రచార భేరిని ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాతంత్ర హక్కులు కోసం నిరంతరం పోరాడుతామన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం తగదన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, బాయి రమణమ్మ, బుగత పావని, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు జగన్ మోహన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు స్రవంతి, సునీల్, అప్పలరాజు, పింకీ లక్ష్మి, సిపిఎం నాయకులు బి.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీపీఎం శాఖా కార్యదర్శులు వి.రామచంద్రరావు, శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితమే ఒక గొప్ప పాఠం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితమే ఒక గొప్ప పాఠమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి132వ జయంతి వేడుకలను సీపీఐ శ్రేణులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న అంబేద్కర్ జన్మించారని, బాబా సాహెబ్ బాల్యంలో చదవడం, రాయడంలో చాలా వేగంగా ఉండేవారని గుర్తు చేశారు. సమాజ సంక్షేమం కోసం జీవించాలనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూక్తిని ఎర్ర జెండా సాక్షిగా సీపీఐ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తోందని కామేశ్వరరావు ప్రకటించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, మండల కార్యదర్శి మోపాడ మధు, నాయకులు షేక్ స్వామి, నిమ్మకాయల అప్పలరాజు, వాడపల్లి గోపి, కళాసీ, మోటారు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: పేదల హక్కులు కోసమే అంబేద్కర్ రాజ్యాంగంను రచించారని చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి నాగార్జున అన్నారు. ఈ సందర్భంగా జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మన రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన విధులు, హక్కులు కాలరాస్తున్నారు. ఈ కార్యక్రమంలో పైల బలరాం, దన్నాన రామ చంద్రుడు, ముల్లు రమణ, దన్నాన సూరప నాయుడు, శనపతి శ్రీను, మీసాల నవీన్, గవిడి నాగరాజు, బాణాన రామకృష్ణ నాయుడు, రెడ్డి లక్ష్మణరావు, అరతి సాహు, సబ్బి సోనియా, పనస మణికంఠ, గడే సన్యాసప్పల నాయుడు, ఇప్పిలి సురేష్, మీసాల కాశీ, పైల త్రినాథ్, చల్ల శ్రీరామ్, రేగిడి వాసు, ఇల్లాపు ఆదిబాబు, లెంక లక్ష్మణ్‌రావు, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: డెంకాడ మండలం కంది చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో రాజ్యాంగం అసలు అమలు కావటం లేదని, రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో మీడియాపై వేధింపులు పెరిగిపోయాయని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని, జాతి పిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం బొబ్బిలి ఆర్డీవో శేషా శైలజ ముఖ్య అతిధిగా విచ్చేసి వాటిని ప్రారంభించారు. ఎంపీపీ ఉమా లక్ష్మి, జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు, వైస్ ఎంపీపీ చేపేనా సత్యనారాయణ, తెర్లాం గ్రామ సర్పంచ్ బి.రూపా, ఆనంద్ ల చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ డోలా రాజేశ్వరరావు, మండల అధికారులు, యువత తదితరలు పాల్గొన్నారు.

విజయనగరం: ఎన్నో జాతులు, మతాలు, కులాలతో కూడిన మన దేశం నేటికీ ఐక్యంగా వున్నదంటే అందుకు కారణం భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగమేనని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్., జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక, నగర మేయర్ వి.విజయలక్ష్మి తదితరులతో కలసి డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకొనే కృషిచేయాలన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, న్యాయ శాస్త్రాలన్నింటిలో పరిజ్ఞానం గల మహనీయుడు డా.అంబేద్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎస్.సి. వర్గాలకు చెందిన నాయకులు వీరుబండి జైహింద్ కుమార్, ఆదాడ మోహనరావు, నగర డిప్యూటీ మేయర్‌లు కోలగట్ల శ్రావణి, రేవతి, డి.సి.ఎం.ఎస్. ఛైర్ పర్సన్ అవనాపు భావన, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, సాంఘిక సంక్షేమ డి.డి. రత్నం, అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయ అధికారిణి చంద్రావతి, ఎస్.సి. నాయకుడు గోకా రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

విశాలాంధ్ర – గుర్ల: ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గుర్ల మండలం పల్లె గంద్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జడ్పిటిసి శీర అప్పల నాయుడు సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, పొట్నూరు సన్యాసి నాయుడు కె.వి.సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

డా.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర – విజయనగరం టౌన్: భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు సమసమాజ స్థాపనే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పూర్వపు బాలాజీ జంక్షన్ వద్ద పాత విగ్రహం స్థానంలో కొత్తగా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాలు, కులాలు, జాతుల వారికి సమాన హక్కులు వుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్‌లు కోలగట్ల శ్రావణి, రేవతి, కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

విశాలాంధ్ర –నెల్లిమర్ల: రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం పెదబూరాడపేటలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహసారథులు, కన్వీనర్లకు కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలు అడిగి సర్వే చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షులు కోట్ల పైడినాయుడు, మక్కువ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు జగన్నాథం పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర – గరివిడి: మండలంలో కొండలక్ష్మీపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ పాండ్రంకి కామేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ పతివాడ లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక రైల్వే గేటు దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

మోడీని గద్దె దించండి - దేశాన్ని రక్షించండి

విశాలాంధ్ర – బెలగాం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నుండి ఏప్రిల్ 27వ తేదీ వరకు బిజెపికి వ్యతిరేకంగా ప్రచార భేరి కార్యక్రమాన్ని సిపిఐ - సిపిఎం జిల్లా మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కూరంగి మన్మధరావు, రెడ్డి వేణులు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం నుండి ర్యాలీగా వచ్చి స్థానిక రైతు బజార్ కూడలి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి ఈనెల 27వ తేదీ వరకు మోడీని గద్దె దించండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై నిర్బంధాలు, కేసులు నమోదు చేయడం నిర్బంధించడం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కూరంగి గోపి నాయుడు, జిన్‌సమితి సభ్యులు సింహాద్రి దుర్గారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. అశోక్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యమ్మల మన్మధ రావు, వి. ఇందిరా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి శ్రీదేవి, గొర్లి వెంకటరమణ, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బంకురు సూరిబాబు, పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

శాలాంధ్ర – పార్వతీపురం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు జిల్లా అదనపు ఎస్పీ దిలీప్ కుమార్, పోలీస్ అధికారులు మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లడుతూ అంబేద్కర్ గొప్పమేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి బి.నాగేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎన్ . శ్రీనివాసరావు, ఏఆర్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సీతానగరం మండల టీడీపీ ఆధ్వర్యంలో

మండల టీడీపీ ఆధ్వర్యంలో డాక్టరు బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల నాయుడు, పెదబోగిలి సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మగరికయ్య, రామవరం సర్పంచ్ పెంట సత్యంనాయుడు, సబ్బాన శ్రీను, వెంకట నాయుడు, సత్యనారాయణ, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట: ఐటీడీఏలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ఏపీఓ రోసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారతదేశానికి రాజ్యాంగం ద్వారా పౌరులకు హక్కులు, విధులు అందించిన గొప్ప ఘనత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ యుగంధర్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రంగలక్ష్మి, గురుకులం సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, జీసిడిఓ రాముల మ్మ, కోటి బాబు, రాధాకృష్ణ ఐటిడిఎ సిబ్బంది పాల్గొన్నారు.

సాలూరు రూరల్: భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సాలూరులో ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహెూన్నత వ్యక్తి అన్నారు. దేశంలో న్యాయ, కార్మిక, జల, విద్యుత్, వ్యవసాయ రంగాలు పెద్ద ఎత్తున ప్రగతి సాధనకు అంబేద్కర్ చూపిన మార్గదర్శకత్వం మరువలేనిది అన్నారు.

పార్వతీపురం టౌన్: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఏడవ వార్డులో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని వారు ఇరువురు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ అని అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేటటువంటి అంశాలపై అలుపెరగని కృషి చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బొబ్బిలి చిరంజీవులు, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పలువురు కౌన్సిలర్లు ,స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

29 మంది డీఎస్సీ అభ్యర్థులు నియామకం

విశాలాంధ్ర - కురుపాం: 1998 డీఎస్సీ ద్వారా మండలానికి 29 మంది డీఎస్సీ అభ్యర్థులు నియామకం అయినట్టు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. 29 పాఠశాలల్లో నియమకాలు చేయగా 25 మంది విధుల్లో చేరినట్టు తెలిపారు. కురుపాం మండలానికి టీచర్స్ కొరత కొంత తీరినట్టైందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుక్రవారం అభినందనలు తెలిపారు.

పీడీఎస్ బియ్యం టెండర్ జరిగేనా...?

విశాలాంధ్ర - సీతంపేట: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ గిడ్డంగుల్లో వ్యాపారస్తులు అక్రమంగా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వలు ఉంచారని సమాచారంతో విజిలెన్స్ అధికారులు సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకొని పౌర సరఫరా గొడౌన్‌లలో నెలల తరబడి వుంచారు. వీటికి టెండర్లు జరిపి ఆ నగదును ప్రభుత్వ ఖాతాల్లో జమ చేయాల్సి వుంది. ఇప్పటి వరకు టెండర్లు జరపకపోవడం వల్ల మిల్లర్లకు ఆ బియ్యాన్ని తక్కువ ధరకు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మకాలు జరపాలని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు డిమాండ్ చేశారు.

అంబేద్కర్ మార్గదర్శకులు...

విశాలాంధ్ర - పాలకొండ: భారతదేశానికి అంబేద్కర్ మార్గదర్శకులుగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్. సబ్ కలెక్టర్ నూరాల్ కమర్. డి.ఎస్.పి జీవి కృష్ణారావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక యలం జంక్షన్లో డియర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల రారాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన జ్ఞానసీలుడు అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన మార్గమే నేటి సమాజానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు కమిషనర్ లిల్లీ పుష్పనాదం. నూతలపాటి భరత భూషణ్ రాజు బత్తిన మోహన్ రావు, ఎండిఓ త్రినాధ రావు కమిషనర్ సర్వేశ్వరరావు, కళింగ ప్రేమ్ భూషణ్, అనేకమంది దళిత సంఘాల నాయకులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

రాజన్నదొరను సత్కరించిన 98 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు

విశాలాంధ్ర – సాలూరు రూరల్: సుదీర్ఘ కాల నిరీక్షణ అనంతరం 98 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు మినిమం టైం స్కేల్ ప్రాతిపదికన ఉపాధ్యాయులుగా విధులలో చేరారు. వీరంతా శుక్రవారం ఉదయం ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సిఎం రాజన్నదొరను కలిసి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యను పరిష్కరించి ఉద్యోగ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. 25 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించి తమను, తమ కుటుంబాలను ఆదుకున్నారని వారంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ డిప్యూటీ సిఎం రాజన్నదొరను ఘనంగా సన్మానించారు. సాలూరు నియోజకవర్గంలో 75 మందికి ఉపాధ్యాయ కొలువులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో 98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు కొల్లి రామకృష్ణ, కాశీ నాయుడు, రాజేంద్ర పాడి, ఉమా కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహెూన్నత వ్యక్తి అంబేద్కర్

జనసేన నియోజక వర్గ నేత అక్కివరపు

విశాలాంధ్ర – సీతానగరం: బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని బలిజిపేట మండలములో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి జనసేన నేతలు అక్కివరపు మోహనరావు, బాబు పాలూరు తదితరులు నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తిప్రదాతని, రాజ్యాంగాన్ని రచించిన మహెూన్నత వ్యక్తని కొనియాడారు. ఆయన జయంతి రోజున చలివేంద్రంను ప్రారంభం చేసి మజ్జిగను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బలిజిపేట, బొబ్బిలి మండలాలకు చెందిన జనసేన సైనికులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలో జోగింపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జనసేననాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి అల్లు రమేష్, ఆంధ్రప్రదేశ్ జనసేన నాయకులు మురళీ కోట్యాడ, కళ్యంపుడి సత్యన్నారాయణ, భాస్కర్, ప్రకాష్, బాలకృష్ణ, అఖిల్, సంతోష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

హెల్త్ వెల్నెస్ కేంద్రాలను డీఐఓ పరిశీలన

విశాలాంధ్ర – బెలగాం : ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మండలం అడ్డాపుశీల, కృష్ణపల్లి గ్రామాల్లో హెల్త్ వెల్నెస్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన హెల్త్ మేళా కార్యక్రమంలో రక్త పరీక్షల పరికరాలు, ఆరోగ్య తనిఖీల పరికరాలు, మందులు, ఇతర దయాగ్నొస్టిక్స్ పరిశీలించారు. అదేవిధంగా వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ సూచనల మేరకు ప్రతి నెల 14వ తేదీన హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు ముందస్తుగా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో అందుబాటులో ఉండే వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పదిహేను రకాల పరీక్షలు, అరవై ఏడు రకాల మందులు, పన్నెండు రకాల వైద్య సేవలు, టెలికన్సల్టేషన్ ద్వారా స్పెషలిస్ట్ వైద్య%శీ% అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి. పోలమ్మ, బోను రామినాయుడు, సూపర్ వైజర్లు శంకరరావు, జయగౌడ్, సిహెచ్ఓలు శ్రావణి, శ్రీదేవి, ఎఎన్ఎంలు శాంతి, నిర్మల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన డీసీఎంఎస్ చైర్ పర్సన్ డా.అవనాపు

విశాలాంధ్ర - విజయనగరం: విజయనగరం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎస్. నాగలక్ష్మి నటరాజన్న ఉఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెట్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందించారు. రైతులకు తక్కువ ధరలకే విత్తనాలు,ఎరువు అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలలో డిసిఎంఎస్ పాత్రపై ఈ సందర్భంగా వివరించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో డిసిఎంఎస్ అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసేందుకు అధికార యంత్రాంగం సహకరించాలని డాక్టర్ అవనాపు భావన ఈ సందర్భంగా నూతన కలెక్టర్ నాగలక్ష్మిని కోరారు.

చెరువుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ముషిడివల్లి పంచాయతీ పరిధిలోని ఎస్.వి.ఎన్ లేఔట్ ఆవరణలో గల ప్రభుత్వ చెరువులు ఆక్రమణకు గురి కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ డి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ చెరువులు ఆక్రమణలకు గురికాకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తహశీల్దార్ వెంట గ్రామ వీఆర్వోలు ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో గల 14వ వార్డుకి చెందిన చిన్నచెరువు గట్టుపై నివసిస్తున్న పతివాడ.తిరుపతి ఇల్లు గురువారం రాత్రి అకస్మాత్తుగా గ్యాస్ బండ పేలి అగ్నికి ఆహుతై పూర్తిగా దగ్ధం అయింది. ప్రమాద సంఘటన తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబినాయన శుక్రవారం తెల్లవారుజామున హుటాహుటిన అగ్ని ప్రమాద స్థలానికి చేరుకొని బాధితులైనటువంటి పతివాడ తిరుపతిరావు కుటుంబానికి డబ్బును ఆర్థిక సహాయం చేస్తూ నిత్యావసర వస్తువులైనటువంటి బియ్యం, పప్పు, ఉప్పు, నూనె, వంటసామాన్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యొక్క వార్డు మాజీ కౌన్సిలర్ ఏగిరెడ్డి.శ్రీధర్ ,వార్డ్ ఇన్చార్జులు బంటు.సోంబాబు చేపేన.పైడిరాజు , సంబాన.గోపి , కౌన్సిలర్ ప్రతినిధులు బొత్స.అప్పారావు , బొట్ట.శివ మాజీ కౌన్సిలర్ గొర్లి.అంకులు , పతివాడ.రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుగా మహేష్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - సీతానగరం: అంటిపేట గ్రామ సర్పంచుగా సిరికి మహేష్ చేసిన సేవలు ఎంతో అభినందనీయమని సచివాలయం ఉద్యోగులు, గ్రామపెద్దలు, వార్డుసభ్యులు తెలిపారు. శుక్రవారంనాడు సర్పంచ్ మహేశ్ దంపతులను సచివాలయంలో ఘనంగా సత్కరించారు. మహేష్ గురువారం ఉపాధ్యాయునిగా చేరడంతో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. అంటిపేట పంచాయతీ అభివృద్ధిలో, అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు మహేష్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. గతంలో మహేష్ తల్లి సర్పంచుగా పనిచేసిన సమయంలోనూ, ప్రస్తుతం ఆయన పదవీ కాలంలోను అంటిపేట అన్నింటిలో ముందంజలో ఉండేదని కొనియాడారు. సన్మానగ్రహీత మహేష్ మాట్లడుతూ తనకు విధ్యార్థులకు బోధించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి ప్రభుత్వానికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రెటరీ శశిభూషణరావు, ఉప సర్పంచ్ బొంగు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మహానాడు సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రేగిడి : వచ్చే మే నెలలో రాజమండ్రి లో తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే మహానాడు సభను విజయవంతం చేయాలని మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి అన్నారు. శుక్రవారం రేగిడి మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు నివాసంలో ఆమె స్వయంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక చేపడుతున్న మహానాడు సభకు రాజాం నియోజకవర్గం సంతకవిటి ,వంగర, రేగిడి, రాజాం, మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రామకృష్ణ గారితో మాట్లాడుతూ మహానాడు సభ విజయవంతానికి చొరవ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు పైల వెంకటరమణ, కేశవ నాయుడు, టెంకి కృష్ణ, బెజ్జిపురం శ్రీనివాసు, అప్పారావు దొరగారు, ఆదినారాయణ, వైకుంఠ రావు, గేదెల అప్పలనాయుడు, శ్రీధర్ , తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

జగన్ పాలనలో రైతులకు అన్ని కష్టాలే

విశాలాంధ్ర - పాచిపెంట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలనలో రైతులు కన్నీ కష్టాలేనని గిట్టుబాటు ధర లేక విత్తనాలు ఎరువుల ధరలు ఎన్నడు లేని విధంగా పెరిగిపోయి ఆదేమి కర్మ అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సాలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో గల మాతుమూరు గ్రామములో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో మాట్లాడారు. పండించిన పంటను ప్రభుత్వం తీసుకుపోవడంతో కళ్లాల్లో ధాన్యాన్ని రాత్రివేళ కుటుంబ సభ్యులతో కాపలా కాస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖి సూర్యనారాయణ పాంచాలి సర్పంచ్ గూడెం యుగంధర్ నాయకులు కనకరాజు కోరుపల్లి సురేష్, పటువురు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సీమంతానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-జామి: జామి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత ముకుంద శ్రీను కుమార్తె అన్నపూర్ణకు శుక్రవారం ఏకోట సీతంపేటలో సీమంతం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ఎస్‌కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారి హాజరై అన్నపూర్ణను ఆశీర్వదించారు. ఈసందర్భంగా పలువురు ఆమెను కలుసుకుని తమ గ్రామాల విషయాలను మాట్లాడారు. అన్నంరాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం నేత ముకుంద శ్రీను మొదటి నుంచి తమ కుటుంబానికి ఎంతో అభిమానస్తుడిగా ఉన్నారని అన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బహుజన ప్రజల దిక్సూచి, ప్రపంచ మేధావి అయినటువంటిభారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రత్యేక పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి కృష్ణ, రాకోటి నాగమ్మ , వై సూరి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం బొబ్బిలి పట్టణంలో స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రజా ప్రతినిధులు,వార్డ్ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి నిండు మనసుతో పూలమాలలు వేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,బుడా చైర్మన్ ఇంటి పార్వతి,గోపాలరావు,మున్సిపల్ కౌన్సిలర్లు,మండల,పట్టణ జేసిఎస్ కన్వీనర్లు తమ్మిరెడ్డి దామోదర్,రేజేటి ఈశ్వరరావు, వైసిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

దీపురుపల్లి: పట్టణంలో డా.బీఆర్. అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (చెదబాబు), విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట అప్పల నర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష (సంధ్య), సర్పంచ్ మంగళగిరి సుధారాణి తదితరులు నివాళులర్పించారు.

శృంగవరపుకోట : డాక్టర్ అంబేద్కర్ కృషి ఫలితమే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శృంగవరపుకోట గ్రామంలోని పి.టి.డి (ఆర్టీసీ) ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.కోట డిపో కమిటీ సభ్యులు సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు.

అనంతరం బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామంగా కృషి చేశారని, ఆయన జీవితంలో ఎన్నో దారుణమైన అవమానాలు, బాధలు పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు జి.మల్లీశ్వరరావు, పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, బిటిడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, ఐటిడిపి నియోజకవర్గ సెక్రెటరీ అనకాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలే దేశానికి శరణ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భముగా, ఎస్.కోట దేవిగుడి జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు సింహాచలం, దేవి, ఆదిలక్ష్మి, గోరీశ్వరి, గిరి, షేక్ బషీర్, వార్డు మెంబర్లు సూరిబాబు, అర్జున్, స్టోన్ క్రషర్ అధినేత శ్రీవెంకటరావు, నాయకులు మోపాడ శ్రీను, రమణ, గంగరాజు, సూరి అప్పారావు, శంకర్, తిమిడి సతీష్, పొట్నూరు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: మండలంలోని రామభద్రపురం, తారాపురం, ఆరికతోట, రొంపిల్లి, కోట శిర్లాం, గ్రామాలలో ఘనంగా 132వ అంబేద్కర్ జయంతి జరిగింది. రామభద్రపురం ఎగువ హరిజన వీధిలో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, సిఐటియు నాయకులు బలసా శ్రీను పలువురు అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తారాపురంలో ఎస్‌బి సురేంద్ర నాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయులు చిన్నయ్య మాస్టర్, ఉపాధ్యాయులు మాస్టారు, సర్పంచ్ ప్రతినిధి వెదుర రామారావు, ఎంపీటీసీ ప్రతినిధి బి చిన్నారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.

గరివిడి : పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న భారత రత్న డాక్టర్ : బి.ఆర్ .అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 133.వ.జయంతి కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, గరివిడి మండల యం.పి.పి. భర్త మీసాల విశ్వేశ్వరావు, వైస్. యం.పి.పి. గుడివాడ. శ్రీరాములు, డిసిసిబి డైరెక్టర్ సివుకు కాంతారావు, మండల వైసిపి నాయకులు లెంక. శ్రీరాములు, అగ్రికల్చర్ చైర్మన్ పొన్నాడ. కుమార్, కోడూరు సర్పంచ్ గేదెల.ఆదినారాయణ గరివిడి సర్పంచ్ .కుమార్ మండల నాయకులు శ్రీనివాస్, గొర్లె వర్మారెడ్డి, దళిత నాయకులు డి.సంజీవరావు, బి.సూర్యనారాయణ బి.పోలీసు అక్కినాయుడు, చిన్నప్పుడు గారు ఆర్. రామారావు మరియు గ్రామ తహసిల్దార్ పాల్గొన్నారు.

జామి: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరిపారు. మండలంలోని ప్రధానంగా జామి, జెడి.వలస,భీమసింగి, కుమరాం, అట్టాడ, అన్నంరాజుపేట, గొడుకొమ్ము, అలమండ, చింతాడ, జాగరంతోపాటు ఇతర గ్రామాలలో సైతం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలు దళిత సంఘాలు జయంతిని పురస్కరించుకుని భారీ వాహనార్యాలీలను నిర్వహించారు.

మండల కేంద్రమైన జామిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు బండారు పెదబాబు, రెడ్డి పైడిబాబు, మాజీరెడ్డి శ్రీలక్ష్మి, ఇప్పాక వెంకటత్రివేణి, దనియాల పైడిరాజు, ఎర్నింటి అప్పలరాజు, కొత్తలి సూర్యారావు, చిప్పాడ నాగరాజు, నరసింహనాయుడు, అప్పలనాయుడు తదితరులు హాజరై నివాళి అర్పించారు. అలాగే ఉత్తరాంధ్ర గిరిజన, దళిత హక్కుల వేదిక కోఆర్డినేటర్ నేతేటి కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మండల స్థాయిలో బైక్ ర్యాలీని ప్రారంభించారు.

గజపతినగరం: అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ శుక్రవారం శుక్రవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గజపతినగరం జాతీయ రహదారి ప్రక్కనగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లంక చిన్నం నాయుడు, లంక సత్యనారాయణ, జె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం/బాడంగి: బాడంగి మండలం ఆకులకట్ట గ్రామంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామ సర్పంచ్ పువ్వాల సత్యనారాయణ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గజపతినగరం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని గజపతినగరం శుక్రవారం సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమానికి సూచికంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నేరం కోసం నియంతృత్వ పోకడలకు పోయి దేశ గౌరవాన్ని మంట కలుపుతుందని ఫెడరల్ వ్యవస్థను రాజ్యాంగం మూల సూత్రాలకు తీరని దెబ్బ తీస్తోందని విద్యా వైద్యం ప్రజలకు దూరం చేసిందని ధరలు పెంచి ప్రజలను నెట్టేట ముంచుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ నాయకులు జి శ్రీనివాసరావు సిపిఐ మండల పార్టీ నాయకులు జి.రామునాయుడు జై కృష్ణ పైడిపు నాయుడు గోవింద తదితరులు పాల్గొన్నారు

బొండపల్లి: బొండపల్లి మండలంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోరాడ కృష్ణ, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ,చిన్న రాజు, క్లస్టర్ ఎస్ శ్రీను, ఎక్స్ సర్పంచ్ లు టి అప్పలనాయుడు, శ్రీను, ఎక్స్ ఎంపీటీసీ ఆదినారాయణ, యూనిట్ ఇన్చార్జిలు వెన్ను రామనాయుడు, బొద్దు ఉమామహేశ్వరరావు, గేదెల మహేష్, కాసా రంగనాయకులు బివి రమణ, శంకర్, వేంద్రం సంతు శివ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ విజయనగర అసెంబ్లీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భాజపా ఎ పి స్టేట్ భారత్ కో. కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ విజయనగర నియోజక వర్గ నాయకులంతా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాజపా విజయనగర నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్, రూరల్ అధ్యక్షులు ఇమంది సుధీర్, కొండల శ్రీనివాస్, పసుపులేటి గిరిబాబు, ఇప్పిలి గోపాల్ కృష్ణ, కంది సీతారాం, రాష్ట్ర భాజపా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు సరిది దుర్గాప్రసాద్, భాజపా సీనియర్ నాయకులు , అప్పారావు దొర, లద్దు రాజు, మజ్జి రమేష్, పిల్ల నవీన్, మహేష్, కూర్మారావు, రిక్కి పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం: ప్రపంచ ఆదర్శ ప్రాయుడు ,దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి అన్నారు. శుక్రవారం ఆమె నివాసంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండలంలో గల వి కృష్ణాపురం, పెదమానాపురం గ్రామాల్లో మండల జనసేన పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు మామిడి దుర్గాప్రసాద్, సత్యనారాయణ సూర్య, నాగు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గురుపల్లి: బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప స్ఫూర్తి ప్రదాతని ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల,బాపూజీ నాయుడన్నారు. మండల పరిధిలోని దళాయివలస రావివలస గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగామా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఇన్చార్జ్ ప్రసాద్, రావివలస సర్పంచ్ బొప్ప అప్పడు, గుంట్రెడ్డి. సత్యనారాయణ,గుంట్రెడ్డి సురేష్ కుమార్ సర్పంచ్ గులిపల్లి.నారాయణమ్మ, ఎం.పి.టి.సి. బొంగు.గులిపల్లి.శ్రీనువాసనాయుడు,బొంగు. కోటేశ్వరరావు, గులిపల్లి.కాశి నాయుడు, కన్నంనాయుడు,బంతపల్లి. రామారావుతదితరులు పాల్గొన్నారు.

విజయనగరం : భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశానికి దిక్కులేని నిలిచిన గొప్ప రాజ్యాంగాన్ని అందించిన నవభారత నిర్మాతగా పేర్కొన్నారు. భారతరత్న డా.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లాపరిషత్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల వారిని ఇతరులతో సమాన స్థాయికి తీసుకువచ్చేందుకు వారికి ప్రత్యేక హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఒ. అశోక్ కుమార్, మన్మథకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిని తహశీల్దార్ ఎన్వీ రమణ తెలిపారు.శుక్రవారం అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్ ఐ నీలకంఠం నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

రహదారి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరంలోని 6వ డివిజన్ ప్రశాంతి నగర్ లో 22.50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రహదారి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఆ ప్రాంతానికి చేరుకున్న ఆయనకు స్థానికులు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ బొద్దాన అప్పారావు, డివిజన్ కార్పొరేటర్ అల్లి సత్యవతిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ ప్రాంతంలో రహదారి సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొనే వారిని, సమస్యను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తెచ్చిన వెంటనే అది పరిష్కారం అయ్యే విధంగా 22.50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జిలు బోడసింగి ఈశ్వరరావు, వైసిపి నాయకులు అల్లి శ్రీనివాసరావు, దిబ్బిరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ : - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వల్లంపూడి ఎస్ఐ కె రాజేష్ శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హైస్కూల్ చెందిన 30 విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన దేశంలో బడుగు బలహీనులకు స్వేచ్ఛ సమానత్వాలు దక్కాయని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మెలగాలని విద్యార్థులకు సూచించారు. పోలీస్ సిబ్బంది రమేష్ కనకరాజు మహిళా పోలీస్ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదో రోజూ కొనసాగిన జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం ఎనిమిదోరోజున శుక్రవారంనాడు నిర్వహించామని మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగుచిట్టిరాజు, జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, ఎంపిపి బలగ శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ బాబ్జీ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వరనారాయణ, మాజీ సిడిసి చైర్మన్ సదిమెంటి రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీలు అంబటి కృష్ణంనాయుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, మాజీ ఎంపిపీ కొట్నానటేశ్వరరావ్, మండల వైసిపిఅర్సీపీ నేతలు అర్ని పార్థసారథి, గాజాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, బొన్నాడ శివ తదితర మండల నాయకులు తెలిపారు. పెదఅంకలం గ్రామంలో ఎంపిపి బలగ రవనమ్మ, లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ బాబ్జీ, కాసాపేటలో తెంటు వెంకట అప్పలనాయుడు,చినభోగిలి, బక్కుపేట, తామరఖండి, గెద్దలుప్పి, కోట సీతారాంపురం, గాదెలవలస, జానుముల్లు వలస, సుభద్ర సీతారాంపురం, పెదభోగిలి, అప్పయ్యపేట, జోగిపేట, నిడగల్లు, ఇప్పలవలస, పాపమ్మవలస, కొత్తవలస, అంటిపేట, బూర్జ, కృష్ణరాయపురం, పనుకుపేట, దయానిధిపురం, లక్ష్మీపురం , బల్ల కృష్ణాపురం, బగ్గందొరవలస, మరిపి వలస, సూరమ్మపేట గుచ్చిమి, జోగమ్మపేట తదితర గ్రామాల్లో గురు వారంనాడు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను నిర్వహించారు.

దత్తిరాజేరు: మండలంలో గల పోరలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పలనర్సయ్య శుక్రవారం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమల తీరును తెలుసుకున్నారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, వీసీసెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మిత్తిరెడ్డి ధనలక్ష్మి, సర్పంచులు, వైసిపి నాయకులు పలు శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు

జట్టు ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - కురుపాం: కురుపాం మండలం వలసబల్లేరులో జట్టు సంస్థ ఆధ్వర్యంలో మాభూమి రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యులు ఒక రోజు శిక్షణ కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు. చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలు వివరించారు ప్రకృతి వ్యవసాయం తో పండే పంటలు అయిన కొర్రలు,జొన్నలు,సామలు, ఊదలు,పంటలు ను పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు. రైతులు జట్టు ట్రెనింగ్ కో - ఆర్డినేటర్ సూరంనాయుడు ,ఎస్ డి ఎ అన్నపూర్ణ,ఎం .టి నిర్మల కో - ఆర్డినేటర్ సునీల్,సన్యాసి నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ సన్యాసిరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏ సమస్యల పరిష్కారానికి అంబేద్కర్‌కి వినతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల రామ తీర్థం జంక్షన్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ముఖ్యంగా ఆరోతేది హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని, వేతనం రూ.26000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి: గదల

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపితో గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఏపిఎస్ ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ శుక్రవారం పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడుతో కలిసి సీసీ రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. రెడ్డిక వీధిలో రూ.5 లక్షలతో ఈ కాలువ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మొయిద అక్కోజి, చంద్రమ్మపేట సర్పంచి కర్రోతు వెంకటరమణ, ఎంపీటీసీ వాల్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారభేరీ పోస్టర్లను ఆవిష్కరించిన సీపీఎం నేతలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సిపిఎం సిపిఐ పార్టీల కేంద్ర రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విగ్రహనికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసిన అనంతరం ప్రచారభేరి పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాలను

ఎండగట్టాలి. అలాగే ఆర్ఎస్ఎస్, బిజెపిల నుండి ఈ దేశాన్ని, దేశ ప్రజలను రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. మరో స్వతంత్ర పోరాటాన్ని ప్రజలందరం ఐక్యతతో పోరాడి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి సాగనంపాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నాయకులు మద్దిల రమణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీబిజెపిప్రభుత్వంఅవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ ఉద్యోగ ఉపాధ్యాయనిరుద్యోగు లకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తూఅంబానీ ఆదానిల ఆస్తులు పెంచుతూ ఈ దేశ సర్వసంపదలను వారిద్దరి చేతుల్లో పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిల రమణ, చే లికానిముత్యాలు, సన్యాసిరావు, డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'పై సమీక్ష

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి పంచాయతీ కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్ నువ్వే జగన్ అనే కార్యక్రమం పై రివ్యూ నిర్వహించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ గారు మరియు చీపురుపల్లి పట్టణ వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

వారోత్సవాల కరపత్రాలను విడుదల చేసిన ఆర్డీవో హేమలత

విశాలాంధ్ర - బెలగాం : స్థానిక అగ్నిమాపక కేంద్రంలో జాతీయ అగ్నిమాపక దినోత్సవంపై అగ్నిమాపక అధికారి యు. సుధాకరరావు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను, విజయాలను, ధైర్య సాహసాన్ని వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్త వహించేలా చేయడం జాతీయ అగ్నిమాపక దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్య అతిథిగా పార్వతీపురం ఆర్డీవో కె. హేమలత పాల్గొన్నారు. ముందుగా ఆమె అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఆర్డీవో కె. హేమలత మాట్లాడుతూ విపత్తులు ఎదురైనప్పుడు అగ్నిమాపక సిబ్బంది తన ప్రాణాలు పణంగా పెట్టి, ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడుతున్నారని అన్నారు. వారి సేవలను ఆమె కొనియాడారు.

అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర - వేపాడ : అంబేద్కరిజం వల్లే అందరి తలరాతలు మారాయని అటువంటి మహనీయుని జన్మదినం అందరికీ పండగలాంటిదని ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని వేపాడ, వావిలపాడు గ్రామాల్లో మండల మాలమహానాడు, ఏపీ దళిత కూలీ రైతు సంఘం,డాక్టర్ బాబా సాహెబ్ సేవా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. వేపాడలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా వల్లంపూడి నుంచి వేపాడ అంబేద్కర్ విగ్రహం వరకు మండల మాలమహానాడు అధ్యక్షులు దేబార్కి కిరణ్ సారథ్యంలో అంబేద్కర్ చిత్రపటంతో జరిపిన ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొన్నారు. అనంతరం వేపాడ వావిలపాడు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరంజకంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అన్ని వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు, మండల టీడీపీ నాయకులుదాసరి లక్ష్మీ,కొట్యాడ రమణమూర్తి చల్లా వెంకటరావు, పోతల వెంకటరమణ, నిరుజోగి అమ్మతల్లినాయుడు, బూసరి కృష్ణ కుమార్, వేచలపు జగ్గిబాబు పాల్గొన్నారు.

పార్వతీపురం : పార్వతీపురం నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతని, రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. అంబేద్కర్ సమాజానికి దిశా నిర్దేశం చేశారని,అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్, నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, పట్టణ అధ్యక్షుడు గుంట్రెడ్డి రవికుమార్, పార్వతీపురం అధ్యక్షుడు దొగ్గ మోహన్, సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి తిరుపతిరావు, పట్టణ కౌన్సిలర్లు బడే గౌరునాయుడు, తాతపూడి వెంకటరావు, కోలా నరితమధుసూధనరావు, పార్టీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, గర్భాపు ఉదయభాను, కోలాబాబు,బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కృష్ణపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విజయనగరం టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత భారత దేశరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు అజరామరం అని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెట్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ దంపతులు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డిసిఎంఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విక్రమ్, భావన దంపతులు నివాళులు అర్పించారు. సమసమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగా భారత పౌరులు స్వేచ్ఛగా జీవించే హక్కును పొందారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ సాయికుమార్,అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరంటౌన్ : అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి

చేయాలని వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని వనిత వాకర్స్ క్లబ్ పోర్టు శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పట్టణంలోని గుండాల వారి వీధిలో శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముళ్ళపూడి సుభద్ర దేవి మాట్లాడుతూ అంటరాని తనాన్ని రూపుమాపేందుకు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన అంబేద్కర్ దేశాభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసారని అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో, వర్గానికో చెందినవాడు కాదని అంబేద్కర్ అందరివాడని అన్నారు. అంబేద్కర్ రచించిన మన దేశ రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్ సాయి సంతోషిణి, కోశాధికారి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంటౌన్ : ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 132 వ జయంతిని పురస్కరించు కుని అంబేద్కర్ కాలనీ , కలెక్టర్ ఆఫీస్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు....ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ కు నివాళులు అర్పించే అర్హత వైకాపా ప్రజాప్రతినిధులకు, నాయకులకు లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని, వాటిని అరికట్టడంలో ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు,దంతులూరి రామచంద్ర రాజు,రాజేంద్ర ,వంక నరసింగరావు,త్యాడా రామకృష్ణ, ఎంటి రాజేష్,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం : మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతని జిల్లా రెవిన్యూ అధికారి వెంకట రావుఅన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ సమాజానికి దిశా నిర్దేశం చేశారన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ మార్గదర్శత్వంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి విభాగం పర్యవేక్షకులు, జిల్లా జెఏసి నేత శ్రీరామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు స్ఫూర్తిదాయకమని మేయర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జీవిత విశేషాలను మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి మార్గ నిర్దేశం చేసే విధంగా డా. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో విలువైనదని అన్నారు. సమసమాజ స్థాపనకు ఆయన వేసిన బాట అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి,సహాయ కమిషనర్ ప్రసాదరావు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం : బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని చినబోగిలి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తిప్రదాతని, రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. అంబేద్కర్ సమాజానికి దిశా నిర్దేశం చేశారని,అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రిటైర్డ్ టీచర్ సవరపు రామారావు, మాజీ ఎంపిటిసి మాధవ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : శుక్రవారం బీసీ సంఘ కార్యాలయంలో దివంగత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గదుల వెంకటరావు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షతకు ,మత మారణ హెూమానికి, మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన మహా విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమాజం ఎదుర్కొం టున్న అంటరానితనం, మూఢ నమ్మకాలు, కు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన మహానుభావుడని,దళితుల పక్షాన, పేద ప్రజల పక్షాన, ఉన్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, కార్యదర్శి సానమనేటి శ్రీనివాసరావు, గువ్వల రవికుమార్, గొలగాని బంగార్రాజు, దువ్వ వేణు, దువ్వ అప్పారావు, రామకృష్ణ యువత అధ్యక్షులు పట్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ : బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని మున్సిపల్ కమిషనర్ జే. రామ అప్పలనాయుడు అన్నారు.బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్ర వారం మున్సిపల్ కార్యాలయంలో జరిగాయి. జిల్లా రెవిన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ సమాజానికి దిశా నిర్దేశం చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ మార్గదర్శత్వంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం : బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని,అంబేద్కర్ బాట అనుసరణీయమని, అతని అడుగుజాడల్లో యువత నడవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి , ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారని ఆయన చెప్పారు. మొట్టమొదటి న్యాయశాఖమంత్రిగా ఆస్తిలో మహిళలకు హక్కు కల్పించారని, కార్మికులకు పని వేళలు తగ్గించడంతో పాటు ఉద్యోగ భద్రత ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ప్రభాకరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి వి.శశిధర్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డి.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖాధికారి కార్యాలయ సూపరింటెండెంట్ భగీరథ రావు , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం, విద్యార్థినులు నీలిమ, అఖిల తదితరులు మాట్లాడారు.

విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డాక్టర్. భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ అయిన డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ అంబేత్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ, డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నవ సమాజ, సమ సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని, ఆయన రచించిన పటిష్టమైన రాజ్యాంగం వలననే మన దేశ అభివృద్ధి సాధ్యపడిందని, నిన్న జాతులకు బడుగు బలహీన వర్గాలకు ఆయన ఎనలేని కృషి చేశారని అటువంటి మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకొని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం వి సాయి దేవ మణి, ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి మరియు ఎం ఉదయ్ కిరణ్ అధ్యా పకులు ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని డాక్టర్. భీమ్ రావ్ చిత్రపటాన్ని పూలదండలతో అలంకరించి నివాళులు అర్పించారు.

సీతానగరం : బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేకుని కోసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతని, రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. అంబేద్కర్ సమాజానికి దిశా నిర్దేశం చేశారని,అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీటీసీలు సురగాల గౌరీకిరణ్, బురిడి సూర్యనారాయణ, మండల కన్వీనర్ సురేష్, ఆర్వీ కిషోర్, చినభోగిలి సర్పంచ్ కురమాన శ్రీను, ఎంపిటిసి బుజ్జి, పనుకు పేట సర్పంచ్ శ్రీహరితదితరులు పాల్గొన్నారు.

తెర్లాం : మండలం లో పెదపాలవలస గ్రామం లో 132 వ అంబేద్కర్ జయంతి సందర్భంగా డా. బి.అర్. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇంఛార్జి అర్ కే కే రంగారావు(బేబీ నాయన), తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ సభ్యులు తెంటు లక్ష్మున్నాయుడు, రాజాం నియోజకవర్గం మాజీ శాసనసభ సభ్యులు కోండ్రు మురళీ వీరు ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ కార్యక్రమం కు హాజరు అయ్యి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి , గ్రామాల నుంచి అంబేద్కర్ అభిమానులు, దళిత నాయకులు, పెదపాలవలస గ్రామ ప్రజలు హాజరు అయ్యారు.

దత్తిరాజేరు : మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామంలో శుక్రవారం 132వ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పల నాయుడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు రామ్‌జీ రాజ్యాంగ పితామహుడు రాజకీయ వేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రౌతు రాజేశ్వరి, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కదుబండి రమేష్ నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ దత్తి చిరంజీవి, జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, వైసీపీ నాయకులు మజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

సీతానగరం : మండలంలోని కృషి విద్యానికేతన్ ఆధ్వర్యంలో డాక్టరు బి ఆర్ అంబేద్కర్ 132జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృషి స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేత్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్. రమణ) వేడుకలను నిర్వహించారు.ముందుగా అంబేత్కర్ చిత్ర పటానికి క్లబ్ పెద్దలు పిన్నింటి సూర్య నారాయణ, ఎ.తిరుపతిరావు,క్లబ్ ఉపాధ్యక్షుడు యాగాటి నలమారాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సి.హెచ్. రమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కులు కోసం, అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, ఇటువంటి మహనీ యున్ని ప్రపంచ వ్యాప్తంగా ఆదర్శంగా తీసుకు న్నందుకు భారతీయులు గా మనమంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. కార ్యక్రమంలో క్లబ్ కోశాధికారి గోవిందరావు, సీనియర్ సభ్యులు, కోట్ల ఈశ్వర రావు,ఐ.వి. ప్రసాదరావు ,పెనుమత్స అప్పలరాజు, జనార్ధన్ మాస్టారు పాల్గొన్నారు.

బెలగాం : ఎపి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా శుక్రవారం పార్వతీపురం మునిసిపల్ కొత్తవలసలో బొత్స ఆనందరావు (కౌన్సిలర్), నందమూరి కాలనీ ప్రజల ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, అద్దాపుశీల గ్రామంలో నిర్వహించే 132వ అంబేద్కర్ జయంతి మహోత్సవ వేడుకలలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలసి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ గౌరవ వందనం చేశారు. ఈసందర్భంగా జమ్మాన మాట్లాడుతూ మనదేశ రాజ్యంగ నిర్మాత మహనీయుని సేవలను స్మరించుకుంటూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ అని అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేటటువంటి అంశాలపై అలుపెరగని కృషి చేసిన మహనీయుడని, అంతే కాకుండా దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్. బిఆర్ అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, అణగారిన అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, అద్దాపుశీల గ్రామ సర్పంచ్ రామోల పోలమ్మ, మజ్జి గవరయ్య, కోట సురేష్ కుమార్, సురగాల ఉమా, స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బెలగాం : భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ భువనేశ్వర్ జోనల్ ఉపాధ్యక్షులు గంధారవు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్వతీపురం రైల్వే స్టేషన్ సూపరెంటెండెంట్ పి. శ్రీనివాసరావు, ఆర్.పి.ఎఫ్ ఎస్ఐ ఎల్. రమణ, ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ డివిజన్ నాయకులు వి. ఆనందరావు, అన్ని శాఖల రైల్వే ఉద్యోగులు, ఆటో యూనియన్ నాయకులు కె. మోహన్ రావు, పాల్గొన్నారు.

చీపురుపల్లి : వేసవి సైతం ఈ రక్తదాన శిబిరం లో 18 మంది పాల్గొన్న యువత రక్తదానం చేసారు. ఈ శిబిరాన్ని రక్తదాతలు సంస్థ సభ్యులు ప్రారంభించారు. వేదిక. చీపురుపల్లి కాంప్లెక్స్ ఆవరణలో జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత్ రాజ్యాంగ నిర్మాత డా"బి.ఆర్ అంబెద్కర్ జయంతి అయనకు నివాళులర్పించారు మరియు ఇటీవల కోల్ కత్త లో వీధి నిర్వహణలో దేశం కోసం వీర మరణం పొందిన నేవీ కమాండర్ కీ"శే" చందక గోవిందా చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ రక్తదాన శిబిరం వారికి అంకితం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ దేశం కోసం వీర మరణం పొందిన జవాన్లు కు యువత వారికి అండగా నిలవాలని ఆశయ సంస్థ 2005 సంస్థ ప్రారంభించడం జరిగింది అని అప్పుడు నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఆశయ సంస్థ సెక్రటరీ లక్ష్మణరావు, సభ్యులు, ఆర్. మురళి, అనిల్, స్వేతాక్, మణికంఠ యువత మరియు రక్తదాతలు పాల్గొన్నారు

వేపాడ : ఉత్తరాంధ్ర జిల్లాల మాలమహానాడు అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు సారథ్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురష్కరించుకొని వ్యాను కార్లతో నిర్వహించిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. అంబేద్కరిజంపై నిర్వహించిన ప్రచారం హెూరెత్తించింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల మాల మహానాడు అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు స్టానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తవలసలో ప్రారంభించిన ఈ ర్యాలీ జామి, ఎస్ కోట, ఎల్ కోటల మీదుగా వేపాడ మండలాలవరకు కొనసాగిందన్నారు. ఈ ర్యాలీలో ఉత్తరాంధ్ర మాలమహానాడు ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి దెందేటి దేముడు, మోసా వెంకటరావు, విజయనగరం జిల్లా నేతలు వీర్ల ఈశ్వరరావు, పెంటయ్య, కణితి విజయ్, బొత్స దేముడు ,బోని అప్పలరాజు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు రూ.10వేలు ఆర్థిక సాయమందించిన ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట : డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భముగా ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విగ్రహ ఏర్పాటుకు అవసరమైన రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వేపాడ మండల పార్టీ ప్రెసిడెంట్ ముమ్ములూరి జగన్నాథం,స్థానిక సర్పంచ్ ఎమ్.సరోజిని, ఎం.పి.టి.సి బి.వెంకట లక్ష్మి, వైస్ సర్పంచ్ పురుషోత్తమనాయుడు, ముమ్మూలురి సోంబాబు, బోజంకి గోవింద, రామస్వామి పేట సర్పంచ్ శర్మ, చామలాపల్లి సర్పంచ్ సూర్యారావు, స్థానిక జైభీం యువత, నాయకులు గంగరాజు, రమణ, శంకర్, స్థానిక పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బెలగాం : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ శుక్రవారం స్థానిక రైతు బజార్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని గ్రామ రెవెన్యూ సహాయకులు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి ఈశ్వరరావు, కార్యదర్శి జి. కృష్ణారావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు పరిష్కారం చేయలేదని ఫేస్ యాప్ నూతన పద్ధతిని పెట్టి చదువురాని విఆర్ఎలను చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని ఎక్కువమంది గ్రామ రెవెన్యూ సహాయ కులకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకునే సామర్థ్యం లేదని తెలిపారు.